## ⁘ ధనుర్మాసోత్సవమ్ ⁘ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁘

⁝ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 25.12.2021 ⁝

⁝ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⁝

⁝ గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి, అధ్యాపకురాలు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ⁝

**01.** పల్లవి :

నోమునోచి స్వర్గ సుఖము నొంద దగిన సఖియ లెమ్మా ।
కోమలాంగి గడియ తీసి కోరిక తీరగ రమ్మా ।
తామస మేలనో తలుపు త్వరితముగను తీయకున్న ।
మా మది రంజిల్ల ఒక్క మాటైనను పలుక వలదా ॥

॥ నోమునోచి ॥

**02.** చరణం :

పరిమళ యుతమగు తులసిని భక్తితో శిరమున దాల్చెడు ।
హరి పరమాత్ముడు కృష్ణుని హోళిని మనమంత పొగడ ।
కరుణాసాగరు డిచ్చును కనికరమున పురుషార్థము ।
సరసిజాక్షి నిదుర నుండి చయ్యన లెమ్మా నీవిక ॥

॥ నోమునోచి ॥

**03.** చరణం :

చక్రవర్తి కొమరునిచే చంపబడిన కుంభకర్ణుడు ।
ఈ క్రమమగు నిదురయందు నీచే పరాజితుడై ।
అక్రమమగు నిద్దుర నీకు అంటగట్టెనా తెల్పుమ ।
సక్రమమగు మా గోష్టికి సకలాభరణమా రమ్మా ॥

॥ నోమునోచి ॥

\- \- \-